31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 16 జూన్ 2026 పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

◆ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 15 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసు కుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు.ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తివివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని,ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు.బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందు పరుస్తూ పర్యవేక్షణచేస్తున్నట్లు తెలిపారు.

# ఓట్ల తొలగింపునకు బీజేపీ కుట్రలు....

- బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి
- ఓటర్లను కాపాడే బాధ్యత మీదే..
- అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా..
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 15:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా నుండి ఓట్లు తొలగించి అధికారంలోకి రావడానికి కుట్ర చేస్తుందని ఈ కుట్రను భగ్నం చేయాల్సిన బాధ్యత బూత్ లెవల్ పోలింగ్ ఏజెంట్లపై ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పై ధర్మపురి నియోజకవర్గ బూతు లెవెల్ పోలింగ్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం సోమవారం ధర్మపురి లోని ఎస్ హెచ్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లా డుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించడమే ఎందుకు ఉదాహరణ అని మంత్రి అన్నారు. బీజేపీ చేపట్టిన ఓట్ల తొలగింపు కుట్రను అడ్డుకోవడానికి రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చి ఓట్లు కాపాడాలని ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ నిర్వహిస్తున్నా మని మంత్రి తెలిపారు.ఇందులో భాగం గా ధర్మపురి నియోజకవర్గంలో బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని 269 పోలింగ్ బూతుల పరిధిలో 2.37లక్షల ఓటర్లు ఉన్నట్లు మంత్రి వివరించారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలంటే బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటు నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఈనెల ఓటర్ల వద్దకు వచ్చే బూత్ లెవెల్ పోలింగ్ అధికారులకు అన్ని రకాల సమాచారం అందజేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.మాజీ మంత్రులు జీవన్ రెడ్డి కొప్పుల ఈశ్వర్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి అడ్లూరి మరో మారు స్పందించారు. ఇద్దరు నాయకులు అబద్దాలతో కాంగ్రెస్ పార్టీని బలహీనం చేయాలని చూస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. మాజీ మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందని అన్నారు. వడ్ల కొనుగోలు, ఇసుక రవాణాలో తాను అవినీతికి పాల్పడ్డట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంత్రి అడ్లూరి మరో మారు సవాలు విసిరారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి లాగా తాను నాయకులను వర్గాలుగా విభజించి మాట్లాడడం తనకు తెలియదని అన్నారు. ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా నిలుస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా ముందుకు సాగుతున్నానని సోషల్ మీడియాలో కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని నాయకులు, కార్యకర్తలకు మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

◆ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 15 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ అధికారి ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు అమావాస్య ఎఫెక్ట్ ..?

- స్కూల్‌లలో కానరాని విద్యార్థులు,పలుచోట్ల ఇద్దరు ముగ్గురు హాజరు
- మూఢనమ్మకాలు నమ్మోద్దంటున్న విద్యావేత్తలు
- ప్రవేటు పాఠశాలలు 17న పున : ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,ఎర్రాపుర్,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో ప్రభుత్వ ,ప్రవేటు పాఠశాల లకు అమావాస్య ఎఫెక్ట్ కనిపిచింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర విధ్యశాఖ పాఠశాల లను పున : ప్రారంభం చేయగా విధ్యర్థులు హాజరు కాలేదు.పలు చోట్ల ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉన్నారు.ఉపాధ్యాయులు హాజరు అయిన ఫలితం లేక బడిబాట కార్యక్రమం నిర్వహించి పాఠశాల లో సంఖ్య పెంపుకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రవేటు పాఠశాల లు మాత్రం ముందే గమనించి 17 బుధవారంకు పాఠశాల ప్రారంభం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించుకున్నాయి.

**విద్యా సవత్సరం ప్రారంభం అమావాస్య పైన చర్చ...**

సాధరణంగా నెలకో రోజు అమావాస్య ఏర్పడతుంది. కానీ ఎన్నీడు దీనిపై జరగని చర్చ..

2లో

# క్రీడలతో యువతకు స్ఫూర్తి

**-40వ వార్డ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 15 :** ద్యావరాశెట్టి రమేష్ జ్ఞాపకార్ధంగా నిర్వహించిన 40వ వార్డ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న విజేతలకు,రన్నరప్ జట్లకు మున్సిపల్ వైస్‌చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడల్లో యువత చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ,ఐక్యత మరియు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ,విజేతలు మరియు రన్నరప్ జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ.రాజు,రాఘవేంద్ర చారి,ఆడప. పోశెట్టి,లక్కాకుల. హరీష్,నాయకులు తోట.నర్సయ్య,ఆడప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 15 :** పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా నిర్మల్ మండలం రత్నాపూర్ కాండ్లీ ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు. బడికి వచ్చిన విద్యార్థులకు పుష్ప గుచ్చాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.అనంతరం వారికి ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ బుక్‌లను పంపిణీ చేశారు.విద్యార్థులు మొదటి రోజు నుంచి క్రమం తప్పకుండా బడికి వచ్చి శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

# రెండో విడత 232 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**-సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు 232 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత 642 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా రెండవ విడత 232 మంజూరు కావడం జరిగిందన్నారు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు మొదటి విడతలో 536 ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశలలో నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయని అన్నారు ఇందులో 262 ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు కావడం జరిగిందని అన్నారు ఎల్లారెడ్డిపేటకు 42 రాచర్ల గొల్లపల్లికి 22 రాచర్ల బొప్పాపూర్‌కు 21 బండలింగంపల్లి 18 నారాయణపూర్ 15 వెంకటాపూర్ 15రాచర్ల తిమ్మాపూర్ 10 దుమాల 12 రాజన్నపేట 7 హరిదాస్ నగర్ 6 గుండారం.6 అక్కపల్లి 7 కోరుట్ల పేట 7 పదిర 6 సింగారం 5 కృష్ణ నాయక్ తండ 3 అగ్రహారం 3 బాపురుపల్లి తండా గుంటపల్లి చెరువు తండా.జై సేవాలాల్ తండా పోతిరెడ్డిపల్లి రాచర్ల బాపురుపల్లి రాగట్లపల్లి గ్రామాలకు రెండు చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి అన్నారు.

# పాఠశాలలకు అమావాస్య ఎఫెక్ట్ ..?

**మొదటి పేజీ తరువాయి...**
అమావాస్యపై వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యశాఖ అధ్వర్యంలో సోమవారం పాఠశాల పున :ప్రారంభం కావటంతో బడి గంట మోగింది.అయితే అమావాస్య కావడంతో తొలిరోజు తమ పిల్లలను స్కూల్లెకు వంపెదుకు పలువురు తల్లిదండ్రులు జంకుతున్నారు. పోయిపోయి అమావాన్య రోజు పంపాలనే సందేహంతో ముగళవారం సైతం మంచిరోజు కాదని ఇక బుధవారమే పంపుతామని ఎక్కువ శాతం పిల్లల తల్లిదండ్రులు నిర్ధరించు కోవటంతో పలు ప్రవేటు పాఠశాల లు 17న ప్రారంభించేందుకు సిద్ధమ య్యాయి.ఈ మేరకు వాట్సప్ సందేశాలు పంపి మరి పాఠశాల సెలవులను ప్రకటించారు.ఈ నెల 12వ తేదీన శుక్రవారం స్కూళ్లు తెరుచుకోవాల్సి ఉండగా.. తర్వాతి రోజు రెండో శనివారం,అనంతరం ఆదివారం రెండు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలల పునఃప్రారం భోత్సవం 17వ తేదీ వరక పొడిగించిన విషయం పరితమే కాగా 15వ తేదీ సోమవారం అమావాస్య రామకటంతో తొలిరోజు తమ పిల్లలను పాఠశాల కు పంపేందుకు పలువురు పేరెంట్స్ ఆలోచనలో అమావాస్య రోజు మంచిది కాదని వెనుకాముందు అవుతున్నారు.

**మూఢనమ్మకాలు సమ్మోద్దంటున్న విద్యావేత్తలు..**

మూడనమ్మకాలు పాడతే విద్యకు.. మళ్లీ మూడనమ్మకాలను ముడిపెట్టడం సరికాదని పలువురు విద్యావేత్తలు. విజ్ఞాన వేదిక ప్రతినిధులు పేర్కొంటున్నారు. చంద్రుడు.. భూమికి, సూర్యుడికి మధ్యలో వచ్చినప్పుడు ఆకాశంలో ముద్రుడు కనిపించేసి రోజు మాత్రమే అని, దానితో శుభాలు అశుబాలు ఏమీ ఉండవని అంటున్నారు. అమావాస్య వంటి ఖగోళ భవిష్యత్తుతో ఎలాంటి సంబంధం లేదని మూడనమ్మకాలకు దూరంగా ఉంది. పాఠశాలకు ప్రారంభమైన మొదటి రోజు నుంచే పిల్లలను వంపాలని సూచిస్తున్నారు.

### సంప్రదాయాల రథసారథి..

# సామాజిక సేవా తపస్విని కాకగారి విఠలమ్మ

## సేవే పరమోధర్మం.. మహిళా వికాసమే ఆశయం: విఠలమ్మ జీవన ప్రస్థానం



సంగనభట్ల (కాకగారి) విఠలమ్మ గారి మరణం కేవలం ఒక కుటుంబానికి చెందిన వృద్ధురాలి నిర్యాణం కాదు; అది ఉత్తర తెలంగాణ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య చరిత్రలో ఒక మహోజ్వల అధ్యాయం ముగింపు. గోదావరి తీరాన వెలసిన పుణ్యక్షేత్రం ధర్మపురి నగరంలో తొంభై ఏళ్ల సుదీర్ఘ సార్ధక జీవనాన్ని ముగించి, అనారోగ్య కారణాలతో ఆమె కన్నుమూయడం ఆ ప్రాంత సామాజిక వికాసానికి తీరని లోటు. సేవే పరమో ధర్మమనే ఆర్ష వాక్యాన్ని అక్షరాలా నమ్మి, దశాబ్దాల పాటు గ్రామీణ మహిళల అభ్యున్నతికి, ధార్మిక విజ్ఞాన వ్యాప్తికి అంకితమైన ఆమె జీవితం నేటి ఆధునిక తరానికి ఒక సమున్నత మార్గదర్శి, ఆదర్శప్రాయమైన దిక్సూచి.గత శతాబ్దం మధ్యకాలంలో, అంటే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో గ్రామీణ మరియు పట్టణ పరిసరాల్లోని మహిళల పరిస్థితి అత్యంత సంకుచితంగా ఉండేది. సామాజిక ఆంక్షలు, పరదా పద్ధతులు, విద్యావకాశాల లేమి వంటి ప్రతికూల పరిస్థితులు రాజ్యమేలుతున్న ఆ కాలంలోనే విఠలమ్మ గారు మహిళా చైతన్యానికి అంకురార్పణ చేశారు. స్త్రీకి కేవలం గృహ నిర్వహణే కాకుండా విద్యా చైతన్యం, ఆధ్యాత్మిక అవగాహన, సాంస్కృతిక వికాసం అవసరమని ఆమె ప్రగాఢంగా విశ్వసించారు. ఈ ఆలోచనల నుంచే ధర్మపురిలో 'శ్రీ శారదా మండలి' ఆవిర్భవించింది. ముఖ్యంగా ఉద్యోగార్థం ధర్మపురి క్షేత్రానికి యునాని వైద్యులుగా వచ్చిన జె వి బి రామశాస్త్రి సతీమణి, నిరంతర అభివృద్ధి కాముకురాలు, మహిళా ముందడుగు మార్గదర్శి శ్రీమతి రాధిక చౌరవతో, దెమ్మా కిష్టబాయమ్మ, మునిగ్యాల విఠలమ్మ, రొట్టె అన్నపూర్ణ, బల్యాపెల్లి లలితమ్మ, మధ్యాచారి ప్రమీలమ్మ, రామలక్ష్మి, కాకగారి తారమ్మ, తదితర మహిళా ప్రముఖుల భాగస్వామ్యంతో, సంగన భట్ల విఠలమ్మ విశేష కృషి సల్పి శ్రీ శారదా మహిళా మండలి స్థాపనకు నడుం బిగించారు.ఆ సంస్థ స్థాపక సభ్యురాలిగా అడుగులు వేసి, ఆ తర్వాత సుదీర్ఘ కాలం పాటు అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన విఠలమ్మ గారు, శారదా మండలిని కేవలం ఒక భజన కూటంగానో, పూజా సంఘంగానో ఉంచలేదు. దాన్ని మహిళల ఆత్మవిశ్వాసానికి, సామాజిక సమీకరణకు ఒక శక్తిమంతమైన వేదికగా మార్చారు. ఇల్లు దాటని మహిళలను ఒకచోటికి చేర్చి, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఆమె చూపిన నాయకత్వ పటిమ అసాధారణమైనది. అలా ఎన్నో ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహింప చేశారు.భారతీయ సమాజంలో నాటి నుండి నేటి వరకు మహిళల భాగస్వామ్యాన్ని పరిశీలిస్తే, స్త్రీల ఆర్థిక, సామాజిక ఎదుగుదలలో స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థల, మహిళా మండలిల పాత్ర ఎంతో కీలకమైనదని జాతీయ జనాభా లెక్కలు, సామాజిక సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామీణ భారతదేశంలో స్త్రీల అక్షరాస్యత రేటు పది శాతానికి అటూఇటూగా ఉన్న రోజుల్లోనే, మహిళలు స్వయంగా వేదికలపైకి వచ్చి మాట్లాడేలా, సమాజ హితం కోసం గళం విప్పేలా విఠలమ్మ గారు ప్రోత్సహించారు. భాగవతం, రామాయణం, మహాభారతం వంటి భారతీయ ఇతిహాసాలపై ఆమెకున్న పట్టు, అపారమైన అభిరుచి ధర్మపురి ప్రాంతంలో ఒక కొత్త సాంస్కృతిక విప్లవానికి దారితీసింది. నాటి కాలంలో పురాణ శ్రవణం అంటే పురుషులకే పరిమితమనే భావన ఉండేది. ఆ పాత చింతకాయ పద్ధతులను పటాపంచలు చేస్తూ, మహిళల కోసమే ప్రత్యేకంగా భాగవత సప్తాహాలు, పురాణ ప్రవచనాలు, భజన కార్యక్రమాలు, ధార్మిక సదస్సులు నిర్వహించారు. వివిధ సుదూర ప్రాంతాల నుండి ప్రసిద్ధ పండితులను, ప్రవచన కర్తలను ధర్మపురికి ఆహ్వానించి, వారి ద్వారా సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని చేరవేశారు. దీనివల్ల వందలాది మంది మహిళలు కేవలం మతాచారాలకే పరిమితం కాకుండా, వేదాంత విషయాలపై, నైతిక విలువలపై అపారమైన అవగాహనను పెంపొందించు కున్నారు.విఠలమ్మ సేవా పరిధి కేవలం సామాజిక సంస్థలకే పరిమితం కాలేదు, అది దేవాలయ పరిపాలన వరకు విస్తరించింది. తెలంగాణలోని అత్యంత ప్రాచీన, ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రాలలో ఒకటైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలిగా ఆమె నియమితులవడం నాటి రోజుల్లో ఒక చారిత్రక ఘట్టం. ఏటా లక్షలాది మంది భక్తులు, జనసందోహం తరలివచ్చే ఇటువంటి సుప్రసిద్ధ క్షేత్రంలో ఒక మహిళా ప్రతినిధిగా ఆలయ అభివృద్ధి కమిటీలో పనిచేయడం సామాన్యమైన విషయం కాదు. ఆలయ ఉత్సవాల నిర్వహణలో మహిళా భక్తుల సౌకర్యాలను మెరుగు పరచడం, ధార్మిక కార్యక్రమాల్లో పారదర్శకతను పెంచడం, క్షేత్ర పరిధిలో నిత్యాన్నదాన వంటి కార్యక్రమాలను బలోపేతం చేయడంలో ఆమె తనదైన ముద్ర వేశారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కావు, అవి సమాజాన్ని ఏకం చేసే సాంస్కృతిక కేంద్రాలు అనే భావనను ఆమె అక్షరాలా అమలు చేసి చూపించారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా రంగంలో ఆమె నిరంత రం క్రియాశీలకంగా వ్యవహరించారు. మహిళల్లో పరస్పర సహకారం, ఐక్యతను పెంపొందించడానికి పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం, నిరుపేద విద్యార్థులకు విద్యాబుద్ధుల కోసం పలు పోటీలు నిర్వహించి, ప్రోత్సాహకాలు ఇవ్వడం, ఆధ్యాత్మిక గ్రంథాలను ఉచితంగా పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలకు ఆమె అండగా నిలిచారు. ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన వర్గాల మహిళలను కలుపుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి శారదా మండలి ద్వారా కృషి చేశారు. ఒక తరం మహిళల సామాజిక, మానసిక వికాసానికి ఆమె ప్రయాణమే ఒక లైవ్ డాక్యుమెంటరీగా నిలుస్తుంది. గత శతాబ్దపు సాంప్రదాయక కట్టుబాట్లను గౌరవిస్తూనే, మారుతున్న ఆధునిక కాలపు అవసరాలకు అనుగుణంగా మహిళలను ఎలా చైతన్య పరచవచ్చో ఆమె తన ఆచరణ ద్వారా నిరూపించారు. సంప్రదాయాన్ని రక్షించడం అంటే వెనక్కి నడవడం కాదు, ఆ విలువల వెలుగులో ముందుకు సాగడమే అని నమ్మిన తత్వవేత్త ఆమె.ఆమె మరణవార్త తెలియగానే ధర్మపురి నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, ఆధ్యాత్మిక వేత్తలు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ ప్రముఖులు ఆమె నివాసానికి తరలివచ్చి అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటించారు. దశాబ్దా లుగా తమకు మార్గదర్శిగా నిలిచిన విఠలమ్మ గారిని స్థానికులు “మాతృ మూర్తి” అని, “ఆధ్యాత్మిక సేవా తపస్వి ని” అని, “మహిళా చైతన్య దీపిక” అని భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నారు. ఆమె అంతిమయాత్రలో వేలాది మంది మహిళలు, భక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. గోదావరి నదీ తీరంలో జరిగిన ఆమె అంత్యక్రియలు ఒక మహోన్నత సేవా శకానికి ముగింపు పలికాయి. సేవ, వినయం, భక్తి, నాయకత్వం అనే నాలుగు పటిష్టమైన స్తంభాలపై విఠలమ్మ గారి జీవిత సౌధం నిర్మించబడింది. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె స్థాపించిన సంస్థలు, ఆధ్యాత్మిక విలువలు, సృష్టించిన మహిళా చైతన్యం సమా జంలో నిరంతరం సజీవంగా ఉంటాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**

# విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయ్యాలి

**-ప్రధానోపాధ్యాయులతో సమావేశంలో ఎంఇఓ బండారి మధు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (15) :** విద్యర్థుల సంఖ్య పెంపు ఉపాధ్యాయులు కృషి చేయ్యాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల విద్యధికారి బండారి మధు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలకేంద్రం లో సోమవారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి బండారి మధు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం అయినవి కావున ఇప్పటికే అన్ని పాఠశాలలో పరిసరాలు తరగతి గదులు శుభ్రం చేయడం జరిగిందని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం గురించి మాట్లాడుతూ బియ్యం పురుగు పట్టినవి ఉన్నట్లయితే వాటిని పక్కన పెట్టి మంచి బియ్యంతో వంట చేయాలని,వంట పాత్రలు పరిశుభ్రం చేసిన తర్వాతే వాడుకోవాలని సూచించడం జరిగింది.అట్లే వంట చేసే కార్మికులు తలకు ఆప్రాన్,చేతులకు గ్లౌస్ మరియు మాస్కు ధరించాలని తెలిపారు. పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు అన్ని పాఠశాలకు చేరినవి కావున విద్యార్థులకు పాఠశాల ల పునః ప్రారంభం నుండే అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ గత సంవత్సరం కన్నా 20శాతం పెరగాలని సూచించారు.పాఠశాలలో కూల్చి వేసే స్థితిలో ఏవైనా తరగతి గదులు ఉంటే దృష్టికి తీసుకురావాలన్నారు.అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు యుడి ఐఎస్ఈప్లస్‌లో నమోదు చేయగలరని,ఉపాధ్యాయుల, విద్యార్థుల వివరాలు కూడా అప్డేట్ చేయగలరని సూచించడం జరిగింది. టెక్స్ట్ బుక్స్ మరియు నోట్‌బుక్స్ వివరాలను ఐఐ ఎస్‌యంఎస్ పోర్టల్‌లో ఎంటర్ చేయలన్నారు.మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారం వండాలని తెలపడం జరిగింది.గత సంవత్సరం మాదిరిగానే యఫ్ ఎల్ఎన్ మరియు ఎప్ఎల్ఎన్‌లో పురోగతి సాధించే విధంగా చూడగల రని తెలపడం జరిగింది.మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల కు అనుమతి ఉన్నందున విద్యార్థులను చేర్చుకోగలరని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ సమావేశంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు రవీందర్,రాజేందర్, శివరాం,ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**-ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 15 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. సోమవారం పట్టణంలోని 5వ వార్డు లోని ప్రభుత్వ పాఠశాల,అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సంయుక్త బడిబాట కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల తో కలిసి ఇంటింటికి వెళ్లి పాఠశాల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి విద్యను అభ్యసించడం వారి హక్కు అని,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్,మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పని సరిగా పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.అంగన్‌వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగు దలకు,ప్రాథమిక విద్యాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, డ్రాప్‌అవుట్‌ల నివారణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడి సిబ్బంది,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు."ప్రతి చిన్నారి బడిబాటలో నడిస్తేనే సమాజం అభివృద్ధి బాటలో నడుస్తుందని వేముల నాగలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్స్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హరీష్, పేరెంట్స్, విద్యార్థులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షునిగా దగ్గుల వీరేశం



**చురకలు విలేకరి,బీర్పూర్, జూన్ 15 :** బీర్‌పూర్ మండల ఉప సర్పంచు ల ఫోరం అధ్యక్షునిగా దగ్గుల వీరేశం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.బీర్పూర్ మండల కేంద్రంలో జరిగిన మండల ఉపసర్పంచుల సమావేశంలో ఉపసర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షునిగా దగ్గుల వీరేశం, ఉపాధ్యక్షులుగా నారపాక రమేష్,ప్రధాన కార్యదర్శిగా తరల్ల మల్లేశం,కోశాధికారిగా జక్కుల నాగరాజు కోశాధికారిగా శీలం లింగన్నలను ఎన్నుకున్నారు.ఎన్నికైన ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన దగ్గుల వీరేశం ను సర్పంచుల ఫోరం అధ్యక్షులు అర్గకోట రాజగోపాల్ రావు, బీర్ పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్ అభినందించారు.

## సమాజంలో సమరసత భావాలను పెంపొందించాలి

**-సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 15 :** సమాజంలోని అన్ని కులాలు వర్గాల మధ్య సమరసత భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. సోమవారం జగిత్యాలలో జిల్లా సమరసతా వేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, వర్గ విభేదాల కారణంగా సమాజం బలహీనపడు తుందని, దీనిని ఆసరాగా చేసుకుని విదేశీ శక్తులు దేశాన్ని అస్థిరపరిచే అవకాశం ఉన్నందున సమాజంలో అన్ని వర్గాల మధ్య సమరసత భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఏ ఒక్క కులం గొప్పది, ఏ ఒక్క కులం తక్కువ కాదని సమాజ అవసరాల కోసం మాత్రమే కుల వ్యవస్థ ఏర్పడిందన్నారు. అయితే కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం కులం పేరుతో మతం పేరుతో వర్గం పేరుతో ప్రాంతం పేరుతో భాష పేరుతో సమాజాన్ని విడదీస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఆకుతోట వెంకట రమణారెడ్డి, విభాగ్ కన్వీనర్ చిట్ల గంగాధర్, జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ, కనికరం లచ్చన్న, వేదిక జిల్లా నాయకులు రవితేజ, భూమారెడ్డి, వంగల భాస్కరాచారి, పురుషోత్తం, రత్నయ్య చారి, లింగారెడ్డి, రవీందర్, రత్నయ్య, బొందుకూరి శ్రీనివాస్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 15 :** ఆరేళ్ళలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ లక్ష్మణ్ కోరారు. అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా జగిత్యాల ప్రాజెక్టులోని అర్బన్ మూడవ సెక్టార్ పరిధిలోగల 48వ వార్డు గంజి రోడ్ అంగన్వాడి సెంటర్లో సోమవారం అంగన్వాడీ బాట కార్యక్రమంలో కౌన్సిలర్ కొండా అరుణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించడం వలన ఆటపాటలతో విద్యతో పాటు పౌష్టికాహారం ఆరోగ్య పరీక్షలు అన్నీ కూడా అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను తప్పకుండా అంగన్వాడికి పంపించాలని సూచించారు.కొత్తగా నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి తల్లులు,పిల్లలు,కిషోర్ బాలికలతో పాటు అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి,అంగన్వాడీ టీచర్లు తిరుమల దేవి,షాహిన్ సుల్తానా రిజ్వానా బేగం, శ్రీదేవి,తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## బీసీ బాలుర సంక్షేమశాఖ వసతి గృహ ప్రవేశాలకు ఆహ్వానం

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ 15 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర సంక్షేమశాఖ వసతి గృహ ప్రవేశాలకుఅవకాశం ఉన్నట్లు ఇబ్రహీంపట్నం వసతి గృహ వార్డెన్ నరేందర్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈసందర్భంగా అయాన మాట్లాడుతూ వసతి గృహంలో మొత్తం 63 సీట్లు ఖాళీలు ఉన్నాయని అప్లై చేసుకునే విద్యార్థులు కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్,ఆధార్ కార్డ్, ప్రస్తుత తరగతి బోనోఫైడ్, గత సంవత్సరం మెమో అడ్మిషన్స్ కొరకు వసతి గృహ సంక్షేమ అధికారిని సంప్రదించాలని సుచించారు.

## ఉపాధ్యాయులు బ్యాంకు సేవలను వినియోగించు కోవాలి

**- ఇబ్రహీంపట్నం ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ భోగ కిరణ్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (15) :** ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఖాతదారులు ఎస్ బి ఐ బ్యాంకు అందిస్తున్న సేవలను, ఖాతాదారులు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ భోగ కిరణ్ అన్నారు.సోమవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులతో సమావేశంలో మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ప్రాంతాల్లో ఖాతాదారుల అభివృద్ధి కోసం బ్యాంకు సేవలను విస్తృతం చేస్తుందని బ్యాంకు సేవలను ఉపాధ్యాయులు, రైతులు, వ్యాపారులు, సద్వినియోగం చేసుకోని గృహ నిర్మాణం, వాహనాల కొనుగోలుకు రుణ సదుపాయం, భీమా పథకాలు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, రుణం సదుపాయం, ఇతర బ్యాంకు సేవలకోసం ఓడీ, దీర్ఘకాలికరుణాలు, బంగారం ఆభరణాలపై రుణాలు పొందాలని,ఖాత లను బ్రాంచ్ కీ బదిలీ చెసుకోవలని సుచించారు. మరింత సమాచారం కోసం బ్రాంచ్ ను సందర్శించాలని మేనేజర్ కిరణ్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**-అదనంగా రెండు కొత్త ప్లాట్ ఫామ్ లు, 13 రూట్లలో కొత్తగా బస్సు సౌకర్యం**

**-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 15 :** ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ఆర్టిసి కరీంనగర్ ఈడీ సోలామన్ కరీంనగర్ ఆర్ ఎం రాజు, జగిత్యాల డిపో మేనేజర్ తో కలిసి ధర్మపురి బస్టాండ్ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడ్లూరి మాట్లాడుతూ ధర్మపురి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నియోజకవర్గానికి ఐటిఐ తో పాటు డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని త్వరలోనే బస్సు డిపో సాధిస్తామని అన్నారు. ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు ఇవ్వడానికి అంగీకరించారని అన్నారు. ధర్మపురి నుండి నిత్యం 4వేల నుంచి 5వేల మంది ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రత్యేక నిధులతో బస్టాండ్ లో రెండు కొత్త ప్లాట్ ఫాంలు నిర్మిస్తామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో భక్తుల సౌకర్యాల కొరకు తాగునీటి తో పాటు శానిటేషన్ పనులు చేయిస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి నుండి వివిధ గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా కొత్తగా 13 రూట్లలో బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కరీంనగర్ నుండి రాత్రి 8 గంటలకు ప్రత్యేక బస్సు ధర్మపురి వరకు వస్తుందని ఇది చాలామంది ప్రయాణికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఉదయం 8 గంటలకు ధర్మపురి నుండి ప్రత్యేక బస్సు కరీంనగర్ కు నడిపిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రయాణికులు బస్సుల కొరకు వేచి చూడకుండా ఆర్టీసీ సేవలు అందజేస్తామని మంత్రి తెలిపారు.

# విద్యుత్ పనుల్లో చెట్లను నరకవద్దు

**-జిల్లా కలెక్టర్‌కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వినతి**




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 15 :** విద్యుత్ శాఖ పనుల పేరుతో చెట్లను విచక్షణారహితంగా నరికివేయడంపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్ల క్లియరెన్స్ సాకుతో పచ్చదనాన్ని దెబ్బతీయవద్దని ఆయన కోరారు.ఈ విషయమై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు, విద్యుత్ పనులకు నష్టం కలగకుండా తగిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, నిరంతర విద్యుత్ సరఫరా అలాగే ప్రజల భద్రత ఎంత ముఖ్యమో, పర్యావరణ సమతుల్యతను కాపాడే చెట్ల సంరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్నాయని చెట్లను పూర్తిగా తొలగించడం లేదా విపరీతంగా కొమ్మలు నరికి మొద్దులుగా మార్చడం సరైన పద్ధతి కాదన్నారు.అవసరమైన చోట కేవలం అడ్డుగా ఉన్న కొమ్మలను మాత్రమే శాస్త్రీయంగా తొలగించాలని సూచించారు.అటవీ శాఖతో సమన్వయం అవసరంపెద్ద చెట్లు పర్యావరణ సమతుల్యతను కాపాడటం లో,గాలి నాణ్యతను పెంచడంలో, జీవవైవిధ్యాన్ని రక్షించడంలో భూగర్భ జలాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే సంజయ్ గుర్తుచేశారు .విద్యుత్ శాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధి,పచ్చదనం పరిరక్షణ సమాంతరంగా సాగాలని,చెట్ల తొలగింపు లేదా కొమ్మల నరికివేత వంటి పనులు చేపట్టే ముందు తప్పనిసరిగా అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని,జిల్లా వ్యాప్తంగా పచ్చదనం క్షీణించకుండా విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్‌ని కోరుట్ల ఎమ్మెల్యే కోరారు. ఈ సమస్యపై స్పందించిన కలెక్టర్, పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# రారండోయ్ స్కూలుకు పోదాం

**-ప్రారంభమైన పాఠశాలలు పాఠశాలల్లో చిన్నారుల సందడి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 15 :** హుజురాబాద్ మండలంలోని అన్ని పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం సోమవారం పునః ప్రారంభమయ్యాయి. పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల సందడి కనిపించింది. స్కూల్ బస్సులు విద్యార్థులను తీసుకురావడం, విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు తరలిరావడం, తల్లిదండ్రులు పాఠశాలలకు తీసుకురావడం రావడం కనిపించింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త విద్యార్థులను ఉపాధ్యాయులు పూలు చల్లుతూ ఆహ్వానించారు. స్థానిక మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలను ఒక పండుగ వాతావరణం లో తోరణాలతో అలంకరించి నూతనంగా హాజరైన విద్యార్థులకు పూలతో, పుష్పగుచ్చాలతో ఉపాధ్యాయులు స్వాగతం పలికినట్లు తెలిపారు. బడిబాట షెడ్యూల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి హాజరైన విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలను నోట్ బుక్ లను అందజేశామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కనీసం 10 శాతం మేరకు నూతన నమోదు అయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సమావేశాలలో చెప్పినట్లు వివరించినారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను రాబట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం విద్యపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల కృషి చేస్తాయని గుర్తు చేశారు. నేడు దేశంలో ఉన్న ప్రముఖులంతా ఒకనాడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనని ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.



## ఘనంగా ఉపముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు

**-హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 15 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎస్ హెచ్ గార్డెన్లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్రసాంఘిక సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మృదు స్వభావి మల్లు భట్టి విక్రమార్క మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధిలో భట్టి పాత్ర కీలకమని మంత్రి అన్నారు.కెసిఆర్ పాలనలో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో భట్టి విక్రమార్క తన చతురతను ప్రదర్శిస్తున్నారని మంత్రి అన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 15 :** గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్, దమ్మన్నపేట రాఘవపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, అక్షరాభ్యాసం నిర్వహించారు.తల్లిదండ్రులకి, అవగాహన కలిగిస్తూ 3, 4, సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలని కోరారు.అంగన్వాడీ లో ఆటపాటలతో కూడిన విద్య ప్రీస్కూల్ కు సంబంధించిన బుక్స్, అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, కాసం రాజశేఖర్, ముదాము గౌతమి, కాసారపు భవాని అరవింద్ సూపర్వైజర్ జానకి, స్కూల్ హెచ్ ఎం రమేష్, స్వాతి అంగన్వాడి టీచర్లు, సైండ్ల రజిత,తిరుమల, స్వప్న, రమాదేవి ఆశావర్కర్ , లత,లక్ష్మీ ,రాధ, విద్యార్థులు , తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ భూమిలో అక్రమ నిర్మాణాలు

**-ప్రజావాణిలో 22వ వార్డు కౌన్సిలర్ కలెక్టర్‌కు ఫిర్యాదు**

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 15 :** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కృష్ణానగర్‌లో ఎస్ఆర్ఎస్‌పి "శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్"కి సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా ఇళ్లను నిర్మిస్తున్నారంటూ స్థానిక కౌన్సిలర్, వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ?కౌన్సిలర్ అంగడి పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం...కృష్ణానగర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని అయన అన్నారు. సదరు నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి నగరపాలక సంస్థ "మున్సిపాలిటీ" అనుమతులు గానీ, ఎస్ఆర్ఎస్పి శాఖ నుండి ఎన్ఓసి "నో" అబ్జెక్షన్ సర్టిఫికేట్ గానీ లేవని ఫిర్యాదులో పురుషోత్తం పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి హద్దులు లేకుండా ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై విచారణ జరిపి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే సదరు నిర్మాణాలను నిలిపివేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 15 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన కావేరి శోభ తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వచ్చిందని,ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సెగ్గెం ప్రసాద్ ఎస్.సి. కులానికి చెందిన నిరుపేద అయిన తనకు జీవనాధారంగా ఆటో, రెండు పడక గదుల ఇల్లు అందజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన కట్ల పోసక్క, కట్ల పోచం లు గ్రామ శివారులో చేపట్టిన అక్రమ కల్వర్టు నిర్మాణంలో తమ భూమి ఆక్రమణ జరుగుతుందని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ కు చెందిన సత్యనారాయణ రావు తనకు జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో గల భూమి గోదావరి నీటిలో మునిగిందని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని దేవాపూర్ కు చెందిన కాంపెలి వెంకటేశం తన కుమారుడికి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన కళ్యాణి తనకు గృహజ్యోతి, గ్యాస్ రాయితీ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు అందించాలని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బత్తిని సహశ్రీ



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 15 :** ఓరుగల్లు గడ్డపై నిర్వహించిన “కాకతీయ మహా నృత్య కళా వైభవం” కాకతీయ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ నమోదుకు బత్తిని సహశ్రీ ఆధ్వర్యంలోని శ్రీ కళాక్షేత్ర అకాడమీ ద్వారా బత్తిని సహశ్రీ,దాడ రితిక, అనగోని హరిప్రియ కళాకారులు పాల్గొన్నారు.భారతీయ సాంప్రదాయ నృత్య కళ అయిన కూచిపూడి నాట్యంలో శిక్షణ అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, వారి ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రదర్శించే అవకాశాలు కల్పిస్తున్నారు.కళలను కాపాడుతూ భావితరాలకు అందించాలనే లక్ష్యంతో శ్రీ కళాక్షేత్ర అకాడమీ నిరంతరం పనిచేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొంటామని బత్తిని సహశ్రీ తెలిపారు.వీరి పలువురు అభినందించారు.

# ఘనంగా అమావాస్య గాయత్రి హోమం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 15 :** శ్రీ విశ్వ గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి జ్ఞాన మందిర్ లో సోమవారం జేష్ఠ మాస సోమావతి అమావాస్య పర్వదినం శుభసందర్భంగా లోక కళ్యాణార్థం గురూజీ కాసం అశోక్ గుప్త, కొమురవెల్లి లక్ష్మీనారాయణ పర్య వేక్షణలో శ్రీ గాయత్రి మహా హోమం ఘనంగా నిర్వహించారు. హోమంలో పాల్గొన్న దంపతులకు వేద పండితుల ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అన్న దానం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత దంపతులు గుండేటి రాజు, బేబి రాణి, కనపర్తి నాగభూషణం, కటుకం అమర్నాథ్, వనమాల సత్యనారాయణ, సంపత్ , కొమురవేల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కు పాదం మోపాలి




## -పెద్దపల్లి డిసిపి.బి.రామ్ రెడ్డి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 15 :** గ్రామాల్లో గంజాయి పై పోలీసులు ఉక్కు పాదం ఉపాధి అని పెద్దపెల్లి జిల్లా పోలీస్ కమిషనర్ బి రామ్ రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి.రామ్ రెడ్డి సోమవారం గోదావరిఖని డివిజన్ పరిధిలోని గోదావరిఖని 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని 2టౌన్ సీఐలు ప్రసాద్‌రావు,మరియు లింగమూర్తి లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం రిసెప్షన్, స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను ఇన్‌స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న నేరాల స్వరూపం, రౌడీ షీటర్ల వివరాలు, అనుమానితుల ప్రస్తుత పరిస్థితులు గురించి ఆరా తీశారు. స్టేషన్‌వారీగా బ్లూ కోల్ట్స్ సిబ్బంది పనితీరు,వారి విధుల నిర్వహణ సమయాలను కూడా తెలుసుకున్నారు .అనంతరం డీసీపీ అధికారులకు పలు సూచనలు చేస్తూ, ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ షీటర్ల నివాసాలను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలు,సీసీ కెమెరాల ప్రాముఖ్యత,రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య వంతులను చేయాలని పేర్కొన్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి, మత్తు పదార్థాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యంత అవసరమని, పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టాలని సూచించారు.



# బాల గణేష్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం



**చురకలు ప్రతినిధి,మంచిర్యాల, జూన్ 15 :** బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద గల పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో సోమవారం అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల గణేష్ యూత్ సభ్యులు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్టు వ్యవస్థాపకులు అజ్మీర మోహన్,మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధు మాట్లాడుతూ అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 389వ వారం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో బాల గణేష్ యూత్ సభ్యులు,అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,ఎండి రెహానా,గన్నేవరం తిరుమల చారి, మాటూరి వరప్రసాద్, చందుపట్ల లింగమూర్తి, ఎండి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ దేవస్థానంలో మహా అన్నదానం




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 15 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం కురుమ దేవిక, నర్సయ్య దంపతులు భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ప్రతి సోమవారం భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే భక్తులకు అన్నదానం, త్రాగునీటి సౌకర్యం కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూడెం మహేష్, భావండ్లపల్లి భరత్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికుల సంతకాల సేకరణ

## -హమాలి కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 15 :** వీణవంక మండల కేంద్రంలో హమాలి కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హమాలి కార్మికులకు అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు హమాలి యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ..హమాలి కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సామాజిక భద్రత, ఆరోగ్య, ప్రమాద బీమా, పెన్షన్ తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించాలని కోరారు. హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలను మరింత విస్తృతం చేస్తామని. మంత్రి రవి,ఎల్లయ్య, యార రమేశ్, రెడ్డిరాజుల రమేష్, శ్రీను,సమ్మయ్య,నీల రాజయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ భూమిని కబ్జాల నుండి రక్షించండి

### -బిజెపి ఆధ్వర్యంలో నిరసన



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ జూన్ 15 :** హుజూరాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల గ్రౌండ్‌కు చెందిన విలువైన ప్రభుత్వ భూమిని భూ కబ్జాల నుండి రక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి ఆర్డిఓ జల కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న కళాశాల మైదానాన్ని కొందరు ఇటీవల కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కళాశాలలకు సెలవులు ఉన్న సమయంలో జేసీబీలతో భూమిని చదును చేయడం ద్వారా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గారికి వినతిపత్రం సమర్పించి, కళాశాల గ్రౌండ్‌కు వెంటనే అధికారిక సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ చుట్టూ శాశ్వత ప్రహరీ గోడ నిర్మించాలని, కబ్జాకు ప్రయత్నించిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు కోరారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని పరిరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని అన్నారు. విద్యార్థుల క్రీడా అవసరాలు, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటిరాజు జిల్లాకౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీఅధ్యక్షులు గంగిశెట్టి రాజు, సీనియర్ సెంట్రల్ ఫిలిం బోర్డుమెంబర్ సబ్బని రమేష్, నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొమ్మిదవ ప్యాకేజీ కాలువ పనులను పూర్తి చేసి ఎగువ మానేరు నింపాలి

### -21వేల ఏకరాల ఆయకట్టు వరకు కాలువ పనులు పూర్తి చేయాలి
### -నాలుగు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఏగువ మానేరు ప్రాజెక్ట్ ను టూరిజం పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 15 :** తొమ్మిదవ ప్యాకేజీ కాలువ పనులను పూర్తిచేసి ఎగువ మానేరును నింపాలని వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. నర్మల ప్రాజెక్టు పరిరక్షణ కొరకు ఎగువ మానేరు గెస్ట్ హౌస్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అధ్యక్షతన నర్మాల ప్రాజెక్టు పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్మల ప్రాజెక్టు మనుగడ కోసం భవిష్యత్ తరాలకు నీటి భద్రత కోసం మనమందరం కలిసి పోరాడుదామని 75ఏళ్లు పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించాలి. శిథిలావస్థలో ఉన్న కాలువకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని ప్రాజెక్టు రక్షణ కోసం అప్రాన్ నిర్మాణం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎగువ మానేరు నిర్మించిన ఎస్టిమేట్ ప్రకారం 21వేల ఏకరాల ఆయకట్టకు కాలువ పనులు పూర్తిచేయాలని గత ప్రభుత్వ పాలకుల అండదండలతో ప్రాజెక్టు సమీపంలోని ప్రభుత్వ భూముల్లో పట్టాలు పొందిన వారి పట్టాలను రద్దుచేసి అట్టి భూములను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లెల్ల నక్క వాగు ప్రాజెక్టును ఆధునీకరించి ఎగువమానేరులో అనుసంధానం చేసి తంగళ్ళపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేయాలన్నారు. నాలుగు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఏగువ మానేరు ప్రాజెక్ట్‌ను టూరిజం పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలిసి వచ్చే వారిని కలుపుకుందాం, కలిసి రానివారిని ఎండగడుదామని వక్తలు అన్నారు. నాకు జన్మనిచ్చింది మా తల్లి అయితే రాజకీయ జన్మనిచ్చింది సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు అని చెప్పుకునే మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ పదేళ్ళకాలంలో తట్టేడు మట్టిని కూడా తీయించిన పాపాన పోలేదని తీవ్రంగా విమర్శించారు. తొమ్మిదవ ప్యాకేజీ పనులను పక్కనపెట్టి 12 13 ప్యాకేజీ పనులను పూర్తి చేయించి తమ ఎర్రబెల్లి ఫామ్ హౌస్లకు ఇక్కడి నీటిని తీసుకు పోయారని వారు విమర్శించారు రైతుల కోసం ఉద్యమం చేస్తేనే సమస్యలను సాదించుకోవచ్చున న్నారు. నైజాం ప్రభుత్వ కాలంలో నిర్మించిన ఏగువ మానేరును బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేశారని వాటిని మానేరు పరిరక్షణ కమీటీ మానేర్ ప్రాజెక్టును కాపాడుకోవాలని వక్తలు పిలుపు నిచ్చారు. మానేరు పరిరక్షణ కమిటీ కన్వీనర్‌గా గుంటి వేణును మరో ఆరుగురుని కోకన్వీనర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు రాజన్న సిరిసిల్ల జిల్లా జేఏసీ చైర్మన్ కనకయ్య ఎగువ మానేరు పరిరక్షణ సమితి కన్వీనర్ ఓరుగంటి తిరుపతి, మండల కన్వీనర్ మాజార్ ఎగువ మానేరు పరిరక్షణ సమితి కన్వీనర్ ఓరుగంటి తిరుపతి, పౌరహక్కుల సంఘం రాష్ట్రనాయకులు మదాల కుమార్ స్వామి మార్వాడి సుదర్శన్ అడ్వకేట్ సాయి, ఎంఆర్పిఎస్ నాయకులు చంద్రం మండల కన్వీనర్ మాజార్ మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గౌసోద్దీన్ మాజీ సర్పంచ్ రమేష్ వివిధ మండలాల నాయకులు ద్యాప దేవయ్య బండారి బాల్ రెడ్డి, వెంకటి కూర సురేష్, పెద్దిగారి శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఐకెపి గోదాములకు 3కోట్ల 30లక్షల రూపాయలు మంజూరు

### -హర్షం వ్యక్తం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 15 :** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల గోదాముల నిర్మాణం కోసం మొదటి అడుగుగా 3 కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం హర్షదగ్గ విషయమని అదేవిధంగా ఈ యొక్క మంజూరుకు సహకరించినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 15 :** ఏఐసీసీ, టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. స్పోక్స్ పర్సన్, రీసెర్చ్ కోఆర్డినేటర్, పబ్లిసిటీ కోఆర్డినేటర్ వంటి విభాగాలకు అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ నేషనల్ టాలెంట్ హంట్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిషరీస్ ఫాండ్ ల్యాండ్ సర్వే పూర్తి

### -పోతరవేని క్రాంతి అధ్యక్షులు మత్స్యశాఖ మంథని



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 15 :** మంథని మున్సిపల్ పరిధిలోని అయ్యగారి చెరువు పక్కన సర్వే నెంబర్ 20లో గల ఒక ఎకరం 38 గుంటలు ఫిషరీష్ ఫాండ్‌కు సంబందించిన ల్యాండ్‌ను ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్వే చేపించడం జరిగింది. కొంత మంది కబ్జా కోరులు ఇట్టి మా ఫిషరీస్‌కు చెందిన ల్యాండ్‌ను కబ్జా చేయడం జరుగుతుంది. ఇట్టి కబ్జా కోరులపై తగు చర్యలు తీసుకోబడును అని మంథని మత్స్యశాఖ తరుపున హెచ్చరించడం జరుగుతుంది. ఈ యొక్క ఫీషరీస్ ల్యాండ్‌ను సర్వే చేపించండానికి సహకరించిన మంత్రి వర్యులు శ్రీధర్ బాబుకి మంథని అర్డివోకి ఎమ్అర్ఓకి మత్స్యశాఖ తరుపున ధన్యవాదములు తెలిపారు.

# పెయింటింగ్ కార్మికులు యూనియన్ సభ్యత్వం లేకుండా పనిచేస్తే చర్యలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 15 :** పెయింటర్లు పెయింటింగ్ యూనియన్ లో సభ్యత్వం పొందకుండా పనిచేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని బెల్లంపల్లి నియోజకవర్గ పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ లో లేకుండా బయట నుండి ఎవరైనా వచ్చి పని చేస్తే వెంటనే పెయింటింగ్ కార్మికులు దృష్టికి తీసుకురావాలని చెప్పారు. యూనియన్ సభ్యత్వం లేకుండా పెయింటింగ్ పనులు చేపడితే వారిపై ఫైన్ విధించనున్నట్లు తెలిపారు. పెయింటింగ్ కార్మికులు యూనియన్ కు సహకరించాలని కోరారు. పెయింటింగ్ యూనియన్ కార్యాలయ భవనం కోసం ఎమ్మెల్యే వినోద్ కు తెలియజేసినట్లు చెప్పారు.

